PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 30-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :55 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

## రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. పేజి 2లో



# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

## తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

## బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పేజి 2లో

# ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని

## నివారించగలిగాం: సీఎం చంద్రబాబు



అమరావతి: తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు.
"సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి.
తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు.

పేజి 2లో

# కోనసీమ జిల్లాలో 20వేల ఎకరాల్లో వరి పంట నష్టం

## : మంత్రి అచ్చెన్నాయుడు




అమలాపురం: మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. పేజి 2లో

# తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా

## సహాయక చర్యలు

- సత్వరంగా బురద, చెత్త తొలగింపు పనులు
- విద్యుత్ వ్యవస్థను వెంటనే పునరుద్దరించాలి
- పాముకాటు మందుతో పాటు ఔషధాలు సిద్దంగా ఉంచాలి
- కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ఆదేశాలు



మొంథా తుఫాను దృష్ట్యా వచ్చే 48 గంటల పాటు అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. మొంథా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ సీఎస్ కె.విజయానంద్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకి మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలన్నారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే ఔషధాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పేజి 2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ



- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది.

పేజి 2లో

# అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: మంత్రి సీతక్క



మిగతాది 2లో

# తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్



మిగతాది 2లో

# యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్



%అమరావతి: మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పేజి 2లో

# సంపాదకీయం

## ప్రజలు వస్తున్నారు జాగ్రత్త

గత బుధవారం తెల్లవారు జామున ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఢిల్లీ పోలీసులు జరిపిన ఒక ఎన్‌కౌంటర్‌లో బిహార్‌కు చెందిన నలుగురు కరడుగట్టిన క్రిమినల్స్ మరణించారని వార్తలు వచ్చాయి. సిగ్మా ముఠా పేరిట అనేక హత్యలు, దోపిడీకి పాల్పడిన ఈ నలుగురు బిహార్ ఎన్నికలకు ముందు బీభత్సం సృష్టించనున్నారన్న సమాచారం రావడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమై ఈ ఎన్‌కౌంటర్‌ను నిర్వహించారు. ఈ నేరగాళ్లు ఎవరి తరఫున హింసాకాండకు పాల్పడాలని అనుకున్నారు.. ఎవరి సుపారీ తీసుకున్నారు అన్న వివరాలు మాత్రం లభ్యం లేదు. అయితే బిహార్‌లో నవంబర్ మొదటి వారంలో జరిగే ఎన్నికల్లో జరగబోయే హింసాకాండ గురించి ఆందోళనలు మాత్రం కొనసాగుతున్నాయి. నేపాల్‌లో సంభవించిన పరిణామాలు భారత్%-%నేపాల్ సరిహద్దు సమీప ఏడు బిహారీ జిల్లాల్లోని 21 సీట్లపై ప్రభావం చూపవచ్చని భావిస్తున్నారు. కేవలం రెండు దశల్లో జరగాల్సిన ఎన్నికలకుగాను ఇప్పటికే సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీబీపీ తదితర బలగాలకు చెందిన లక్ష మందిని బిహార్‌లో మోహరించారు. దేశంలో ఇంకెక్కడైనా ఎన్నికలు జరగడం ఒక ఎత్తు, బిహార్‌లో ఎన్నికలు జరగడం ఒక ఎత్తు అని అభివర్ణించిన ఎన్నికల కమిషన్ 4.5 లక్షల మంది పోలింగ్ సిబ్బంది, 2.5 లక్షల మంది పోలీసు అధికారులతో పాటు 470 మంది కేంద్ర పరిశీలకులను నియమించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ అధికారులను నియమించామని వారే తమ కళ్లు చెవులుగా వ్యవహరిస్తారని కమిషన్ ప్రకటించింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కేంద్రంలో అధికారం నెరపుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వం బిహార్ ఎన్నికలకు ఎంత ప్రాధాన్యమిస్తున్నదో విశదమవుతోంది.

రాష్ట్ర క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారమే ప్రతి నెలా సగటున 229 హత్యలు జరిగే బిహార్‌లో 20 సంవత్సరాలుగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ఉన్నా పరిస్థితిలో పెద్దగా మార్పు లేదు. హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు జరగని రోజు లేదు. బిహార్‌లో 60 శాతం జనాభా 30 ఏళ్ల వయసులో ఉన్నారని, వారికే ఉద్యోగమూ లేనప్పుడు శాంతిభద్రతల సమస్య రాకుండా ఎలా ఉంటుంది.. అని ఆ రాష్ట్ర అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ ఒకరు వ్యాఖ్యానించారు. బిహార్‌లో ప్రస్తుత నేర న్యాయ విచారణ వ్యవస్థ నేరాలను అరికట్టగల స్థితిలో లేదని పోలీసు ఉన్నతాధికారులే ఒప్పుకుంటున్నారు. బిహార్‌లో ఉపాధి దొరకని లక్షలాది యువజనులు ఇతర రాష్ట్రాలకు వలసవెళుతున్నారు. ఒక అంచనా ప్రకారం 74.5 లక్షలమంది బిహారీలు తమ రాష్ట్రానికి వెలుపల పనిచేస్తున్నారు.

బిహార్‌లో ఉపాధి కల్పన ఎంత ఘోరంగా ఉన్నదో అంచనా వేసేందుకు ఛట్ పూజకు హాజరయ్యేందుకు ఆ రాష్ట్రానికి లక్షల సంఖ్యలో ప్రజలు తిరిగి వచ్చిన తీరే నిదర్శనం. ప్రతి రాష్ట్రం నుంచీ బిహారీలు తిరిగి వచ్చేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ 12వేల ప్రత్యేక రైళ్ళు నడిపినా ప్రతి రైలూ కిక్కిరిసిపోయింది. నిలబడేందుకు కనీసం చోటు కూడా లేకపోవడంతో అశేష జనం ప్రాణాలకు తెగించి రైళ్లపై కూర్చుని ప్రయాణించారు. 'నేను గత నాలుగు రోజులుగా కేవలం రెండుసార్లే భోజనం చేశాను. సామాను పోతుందన్న భయంతో నిద్ర కూడా పోలేదు. టాయిలెట్‌లో కూడా జనం నిండిపోవడంతో 30 గంటల పాటు మూత్రం చేయలేకపోయాను.. ప్రతి ఏడాదీ ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నాను' అని బిహారీ కార్మికుడు ఒకరు చెప్పారు.

ఇవన్నీ చూస్తుంటే బిహార్ అసలు ఈ దేశంలోనే ఉన్నదా.. అని సందేహం వస్తుంది. 4 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగామని, జపాన్‌ను సైతం అధిగమించామని సంతోషిస్తున్నవారు బిహార్‌లో పరిస్థితి చూస్తే విషాదంలో కూరుకుపోకతప్పదు. దాదాపు 20 సంవత్సరాల క్రితం లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆటవిక రాజ్యం ఉన్నదని బీజేపీ తీవ్ర ప్రచారం చేసింది. 2005 సంవత్సరం నుంచీ బిహార్‌లో జనతాదళ్ (యు) అధికారంలో ఉన్నది. అందులో 15 సంవత్సరాలు బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నది. ఇంత సుస్థిరత ఉన్న బిహార్ దేశంలో అత్యంత నిరుపేద రాష్ట్రంగా ఎందుకు మిగిలిపోయింది? ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి నివేదిక ప్రకారం సామాజిక అభివృద్ధి, ప్రజారోగ్య వ్యవస్థ పనితీరు, పాఠశాల విద్యానాణ్యత, సుపరిపాలనా సూచికల్లోను బిహార్ అధమ స్థానంలో ఉన్నది. మూడు సంవత్సరాల క్రితం రైల్వేలో 35వేల ఉద్యోగాల కోసం కోటిమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగలేదన్న ఆగ్రహంతో విద్యార్థులు బిహార్‌లో అనేక ప్రాంతాల్లో రైళ్లను ఆపి బోగీలకు నిప్పంటించారు. అనేక చోట్ల కాల్పులు జరపాల్సి వచ్చింది. ఎన్నికలకు ముందు ప్రతి పార్టీ పెద్ద ఎత్తున ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇస్తుంది. అయితే ఆ హామీలు రాజకీయ నినాదాలుగా మాత్రమే మిగిలిపోతాయి. బిహార్‌లోనే అత్యధిక శాతం మంది పేదరికం, నిరుద్యోగంలోనూ కునారిల్లుతున్నారని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది. బిహార్ స్థూల దేశీయోత్పత్తి, తలసరి ఆదాయం దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే తక్కువ. నీతీ ఆయోగ్ నివేదిక ప్రకారమే దేశంలో అత్యంత ఘోరమైన ఆర్థిక పరిస్థితి ఉన్న రాష్ట్రం బిహార్. రెండేళ్ల క్రితం జరిగిన కుల సర్వే ప్రకారమే దాదాపు 94 లక్షలమంది రోజుకు రూ.200 కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. అక్కడ 12వ తరగతి పూర్తి చేసినవారు కేవలం 10 శాతం మంది మాత్రమే!

దారిద్ర్యం, వలసలు, పాలనా వైఫల్యాలు, హింసాకాండ, కులతత్వం, అవినీతి, ప్రజలను ఉచితాలతో మభ్యపెట్టడం, పేలవమైన విద్యావ్యవస్థ చుట్టూ తిరుగుతున్న బిహార్ రాజకీయాలే ఆ రాష్ట్రం ఆర్థికంగా పరివర్తనం చెందకపోవడానికి కారణం. కుల ఆధారిత, ప్రాంతీయ పార్టీలకు బిహార్‌ను వదిలేసి కాంగ్రెస్ చేతులెత్తేస్తే బీజేపీ ఆ రాష్ట్రంలో ఉనికిని నిరూపించుకోవడానికి నానా కష్టాలు పడుతూ సంకీర్ణ ప్రభుత్వాన్ని ప్రోత్సహించక తప్పని పరిస్థితిలో ఉన్నది. ప్రతి బడ్జెట్‌లోనూ, మోదీ ప్రతి పర్యటనలోనూ రూ.లక్షల కోట్లపైగా ప్రాజెక్టులకు సంబంధించి ప్రకటనలే కాని ఆ మొత్తం బిహార్ రూపురేఖల్ని మార్చేందుకు అక్కడి పరిశ్రమలకు ఉపాధి కల్పనకు దోహదం చేసేందుకు ఉపయోగపడిన దాఖలాలు లేవు. కొన్ని దశాబ్దాల రాజకీయ నిర్లక్ష్యానికి ప్రతీకగా నేటి బిహార్ నిలిచిపోయింది.

ఛట్ పూజ అనంతరం మంగళవారం నుంచి ముమ్మరమవుతున్న బిహార్ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలకు ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడం, ప్రజలకు వాగ్దానాల వర్షం కురిపించడం తప్ప మరో మార్గం లేదు. యథా ప్రకారం ప్రధానమంత్రి బిహార్‌లో సుడిగాలిలా తిరుగుతూ గతంలో ఉన్న జంగిల్‌రాజ్ గురించి విమర్శలు గుప్పిస్తున్నారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన వెంటనే మోదీ తొలుత బిహార్‌కు వెళ్లి అక్కడ పాక్‌కు మరచిపోలేని గుణపాఠం చెబుతామని గర్జించారు. అప్పటి నుంచీ ఇప్పటి వరకు పలుసార్లు బిహార్‌లో పర్యటించిన మోదీ దాదాపు రూ. లక్షా 26వేల కోట్ల మేరకు ప్రాజెక్టులను ప్రారంభించారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే బిహార్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఎన్డీఏకు సంబంధించి మోదీయే రథసారథి. మోదీకి సంబంధించి బిహార్ ఆయన రాజకీయ అధ్యాయంలో ఒక కీలకమైన ఘట్టం. ఇప్పటికే ఆయన పార్టీలోనూ, ప్రజలకూ ఎన్నో ప్రశ్నలకు జవాబులు చెప్పాల్సిన పరిస్థితుల్లో ఉన్నారు. అసలు గత పది సంవత్సరాల్లో బిహార్‌లో బీజేపీ చొచ్చుకుపోయేలా ఆయన ఎందుకు చేయలేకపోయారో, కుల సమీకరణాలను బీజేపీ ఎందుకు అధిగమించలేకపోయిందో అన్నది ఒక ప్రశ్న. బిహార్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించలేకపోతే, ఇతర శక్తులు బలం పుంజుకుంటాయి. బీజేపీ విజయం సాధిస్తే మోదీ తదుపరి రాజకీయ విజృంభణలకు అడ్డుకట్టవేసే వారుండరు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తో సహా అనేక రాష్ట్రాలు ఆయన తదుపరి ఎత్తుగడలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండవల్సి వస్తుంది.

మహాఘట్ బంధన్ తీరేవేరు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 1 వరకు బిహార్‌లో 1300 కి.మీ ఉధృతంగా పర్యటించిన కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆ తర్వాత దాదాపు రెండు నెలల వరకు అక్కడ కనపడకుండా పోయారు. టిక్కెట్ల పంపిణీ విషయంలో తీవ్ర గందరగోళం జరుగుతున్నా, ఆయన పట్టించుకోలేదు. పొత్తు దాదాపు కూలిపోతుందన్న పరిస్థితుల్లో రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. ఓటర్ అధికార్ యాత్ర జరిపిన తర్వాత ఆ ప్రభావాన్ని కొనసాగించేందుకు రాహుల్ బిహార్‌లోనే ఉండి పార్టీని క్రింది స్థాయి

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

మొదటి పేజీ తరువాయి

అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

## తుఫాన్ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్చలు

మొదటి పేజీ తరువాయి

పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారులు, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరకులను పంపిణీ చేయాలని తెలిపారు.

వర్షాలతో రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పంటనష్టం అంచనాలను రూపొందించాలని నిర్దేశిరచారు. మొంథా తుఫాను ప్రభావంతో జరిగిన ప్రాణనష్టం, దెబ్బతిన్న నిర్మాణాలను అధికారులు నివేదించాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులను పర్యవేక్షించడంతో పాటు వర్షాల ధాటికి దెబ్బతిన్న చెరువులు, కుంటలు, కాలువగట్లను పటిష్టపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్స్యకారులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అవసరమైన నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలని మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశర చేశారు.

## ముందస్తు చర్యల వల్లే నష్టాన్ని నివారించగలిగాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగింది." అని చంద్రబాబు తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## సికింద్రాబాద్- విజయవాడ రైల్వేమార్గం.. విద్యుత్ ట్రాక్షన్ పనులకు ఆమోదం




అమరావతి: ఏపీ, తెలంగాణ రాజధానుల మధ్య మరిన్ని రైళ్లను వేగంగా నడిపేందుకు రైల్వేశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సికింద్రాబాద్- విజయవాడ మార్గంలోని గుంటూరు- పగిడిపల్లి, మోటమర్రి- విష్ణుపురం సెక్షన్ల మధ్య విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థ సంబంధిత పనులకు ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ.188.31 కోట్ల వ్యయంతో మూడేళ్లలో పనులు పూర్తి చేయనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. పనులు పూర్తయితే సికింద్రాబాద్- విజయవాడ మార్గంలో మరిన్ని రైళ్లు అధిక వేగంతో, ఎక్కువ సామర్థ్యంతో నడిపేందుకు ఆవకాశం ఉంటుంది. ప్యాసింజర్, సరకు రవాణా రైళ్లను మరింత సమర్థంగా, సజావుగా నడిపేందుకు వీలు ఉంటుందని రైల్వేవర్గాలు తెలిపాయి.

## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

మొదటి పేజీ తరువాయి

నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

## కోనసీమ జిల్లాలో 20వేల ఎకరాల్లో వరి పంట నష్టం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాథుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో కుండపోత వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి



మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది.

**ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్**

హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు

ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు.

# భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ప్రతినిధి**



సామాన్య గిరిజన నేపథ్యం నుండి వచ్చారు. ఆమె తన భర్తను, ఇద్దరు కుమారులను కేవలం ఆరు సంవత్సరాలలోనే కోల్పోయింది, అయినప్పటికీ ఆమె తన సంకల్ప శక్తిని ఎప్పుడూ వదులుకోలేదు. కుంగిపోయే బదులు, ఆమె ధైర్యాన్ని కూడగట్టుకుంది, బోధన ప్రారంభించింది మరియు సామాజిక సేవకు తనను తాను అంకితం చేసుకుంది. దృఢ సంకల్పం మరియు అంకితభావం ద్వారా, ఆమె భారతదేశ ప్రథమ పౌరురాలిగా ఎదిగింది. ఆమె ఎప్పుడూ పేదరికం, వ్యక్తిగత నష్టం లేదా గిరిజన కుల గుర్తింపు బాధితురాలిగా నటించలేదు. ఆమె సానుభూతి కంటే కష్టపడి పనిచేయడాన్ని, జాలి కంటే పట్టుదలను, నిరాశ కంటే విశ్వాసాన్ని ఎంచుకుంది. ఆమె సంస్కృతి మరియు హిందూ విలువలలో లోతుగా పాతుకుపోయిన ఆమె స్థితిస్థాపకత, గౌరవం మరియు బలానికి చిహ్నంగా నిలుస్తుంది. ఎంత స్ఫూర్తిదాయకమైన జీవిత ప్రయాణం, ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా యువతకు పరిపూర్ణమైన రోల్ మోడల్. మీ సంకల్పం విడదీయరానిది అయినప్పుడు ఏ పరిస్థితి కూడా పెద్దది కాదని గుర్తుచేస్తుంది.

నిజమైన స్త్రీవాది... స్త్రీవాదానికి నిజమైన ఉదాహరణ.

# సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ప్రతినిధి**



తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే చేస్తున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్ లో బయల్దేరిన ఆయన... బాపట్ల, కృష్ణా, పల్నాడు, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇటు, మంత్రులు, అధికారులు కూడా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 29**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



పుట్టినరోజు సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ గంగాధర మండల కేంద్రంలోని సురభి స్కూల్ ఆవరణలో తన స్నేహితులతో మరియు టీచర్స్ తో కలిసి మొక్క నాటిన సద్వేశ్ పటేల్. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా తన పుట్టినరోజు సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలోని సురభి స్కూల్ ఆవరణలో టీచర్స్ మరియు తన స్నేహితులతో కలసి స్కూల్ ఆవరణలో మొక్క నాటిన ముదం కమలాకర్ కళా చిన్న కుమారుడు సద్వేశ్ పటేల్. ఈ సందర్భంగా ముధాం కమలాకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మా వంతుగా మొక్క నాటడం జరిగింది. ఇలాగే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను ప్రభావంతో రైతులను మరియు సిబ్బందిని అలెర్ట్ చేశాము

**– జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 జనగామ ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.**



జనగామ జిల్లా లో మొంథా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున భారీ వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరుతున్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు మరియు ఇతర ప్రాంతాల్లో ఐకెపి మరియు పిఏసిఎస్ సెంటర్లలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాం. అదేవిధంగా సంబంధిత అధికారులు రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని అధికారులను కోరారు. రైతుల కోసం మార్కెట్ యార్డు లో టర్పాలిన్లు అందుబాటు ఉన్నాయి కావున రైతులు వడ్ల రాసులు మరియు వడ్ల బ్యాగులు వర్షం కి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు మరియు ఇప్పటికే ఏఎంసీ లో సిబ్బంది ని కూడా అలెర్ట్ చేశాము అని అన్నారు. ఏఎంసీ లో ఉదయం నుంచి సిబ్బంది తో కలిసి ప్రత్యక్షంగా యార్డులో వడ్ల కుప్పలను పరిశీలించడం జరిగిందని అన్నారు.

## అంగన్వాడీ నియామకాల ప్రక్రియ వేగవంతం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 14 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. నియామకాలకు ప్రధాన ఆటంకంగా ఉన్న సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం మంత్రి సీతక్క సమావేశం నిర్వహించి, న్యాయ చిక్కులపై సలహాలు స్వీకరించారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ బిక్షాటన

**– ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పాత బస్టాండు ఆవరణలో దోసిడి పట్టి భిక్షాటన చేసిన నాయకులు**
**– ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 సిరిసిల్ల ప్రతినిధి**

ఈరోజు ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాత బస్టాండ్ ఆవరణలో ప్రజలకు విద్యార్థుల సమస్యలను తెలుపుతూ వర్షంలో దోసెడు పట్టి భిక్షాటనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ

ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమాఖ్య) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల పాత బస్టాండ్ ఆవరణలో "దోసెడు భిక్షాటనతో నిరసన" చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సం"ల కాలం కావస్తున్న విద్యారంగానికి ఇచ్చిన హామీలు గాలికొదిలేసిన పరిస్థితి అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సం"లు అధికారంలో ఉన్న విద్యార్థులకు అన్యాయం చేసింది విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడిన రాష్ట్రం మళ్ళీ అదే దిశగా విద్యార్థుల బలిదానాలు కోరుకుంది పూర్తిగా విద్య వ్యవస్థ భ్రష్టు పట్టించింది గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తెలంగాణ ఇచ్చిన పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనీ విద్యార్థుల సమస్యలు మరిచిపోయారా అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఏఐఎస్ఎఫ్ అండగా ముందుతుందాన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఇటీవల ప్రవేటు దసరాలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని, దీపావళి తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పింది ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను ఆదుకోండి. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల ఇంకెప్పుడు ? ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పాతవి, కొత్తవి అనకుండా మొత్తం వెంటనే విడుదల చేయాలి. సర్కార్ ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థులకు న్యాయం చెయ్యాలి లేని యడల భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శి మంద అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య నాయకులు శశి కుమార్, బట్టి హరికృష్ణ, రాహుల్, సంపత్, శ్రీకాంత్, సన్నీ పాల్గొన్నారు.

# తెలంగాణలో దంచికొడుతున్న వర్షాలు.. ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ హైదరాబాద్ పరిస్థితి ఇది

తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ( అక్టోబర్ 29 ) కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్న క్రమంలో ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 హైదరాబాద్**




రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆకస్మిక వరదలు.. ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. 16 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ జారీ చేయగా.. రాబోయే 24 గంటలు అంటే.. అక్టోబర్ 30వ తేదీ వరకు జాగ్రత్తగా ఉండాలని జనాన్ని అప్రమత్తం చేసింది వెదర్ డిపార్ట్ మెంట్.బి

**ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్**

సిద్దిపేట, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల జనం అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది వాతావరణ శాఖ.

**ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్:**

ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్**

కొమరం భీం ఆసిఫాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

**హైదరాబాద్ పరిస్థితి ఇది**

హైదరాబాద్ లో నాన్ స్టాప్ గా వర్షం కురుస్తోంది.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి చాలా చోట్ల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. సిటీలో ఉదయం, సాయంత్రం సమయాల్లో మామూలుగానే ట్రాఫిక్ జాం ఉంటుంది. ఇక వర్షం పడితే.. పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బుధవారం ( అక్టోబర్ 29 ) ఉదయం నుంచి వర్షంతోపాటు భారీ ట్రాఫిక్ జాం అయ్యింది. అయితే.. సాయంత్రానికి హైదరాబాద్ లో వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని.. రాత్రి అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది వాతావరణ శాఖ.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29**

తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉంది..

ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు, మానేరు వాగు ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలి.. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే అధికారులు దృష్టికీ తీసుకురావాలి..మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దు..కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దు అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దు..కంట్రోల్ రూం అందుబాటులో.వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి






## స్నేహితులు తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వడం లేదని ఆత్మహత్య చేసుకున్న వైద్యుడు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 కరీంనగర్**

కరీంనగర్ జిల్లా నగునూరులోని ప్రతిమ వైద్య కళాశాలలో అనస్థీషియా పీజీ రెండో సంవత్సరం చదువుతున్న ఎంపటి శ్రీనివాస్(42) అనే వైద్యుడు తన నుండి కరీంనగర్ ప్రాంతానికి చెందిన వింజనురి కరుణాకర్ రూ.1.50 కోట్లు, కిరణ్, కవిత, వెంకట నరహరి అనే ముగ్గురు స్నేహితులు రూ.1.35 కోట్ల బ్యాంకు రుణం, బంజేరుపల్లికి చెందిన కుమారస్వామి తన వ్యాపారం కోసం రూ.28 లక్షలు అప్పుగా తీసుకుని, తిరిగి డబ్బు చెల్లించకపోవడంతో మనస్తాపానికి గురైన శ్రీనివాస్ బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేకపోవడంతో, శ్రీనివాస్పై ఒత్తిడి తెచ్చిన బ్యాంకు అధికారులు అప్పు తీర్చమని అడిగితే, డబ్బు ఇవ్వమని, ఏం చేసుకుంటావో చేసుకోమని బెదిరించిన స్నేహితులు దీంతో తీవ్ర మనస్తాపంతో బలవన్మరణానికి పాల్పడ్డ శ్రీనివాస్

# బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని నిజామాబాద్ జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న పేర్కొన్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్, ఐసిపిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 పై మండల స్థాయి అధికారులతో, బాల్య వివాహాల నిరోధక చట్టం శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ,డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, బాల రక్షక్ సభ్యులు సాయిలు, మాట్లాడుతూ...బాల్యవివాహాల చేయడం మరియు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బాలికలకు 18సంవత్సరాలు బాలుర కు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహం చేసుకుంటే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు శిక్షలు విధించవచ్చని అన్నారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉంటూ తల్లిదండ్రులు, గురువుల మాట వినాలని అన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు

- 15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్

**మేకార్తి అక్టోబర్ 29 ప్రతినిధి**

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్%ు% మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్%ు%మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు.పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక




పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల పరిరక్షణ కు ప్రభుత్వం చట్టం చేయాలి

- ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ప్రతినిధి**

మహిళల హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం చట్టం చేయాలని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14 వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28 తేదీలలో హైదరాబాదులో జరుగనున్న సందర్భంగా బుధవారం బాగ్లింగంపల్లి లోనీ ఐద్వా కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీకే శ్రీమతి మాట్లాడారు. మహాసభలో చర్చించబోయే అంశాలు వెల్లడించారు. మహిళల పై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ దాడుల సంఖ్య ఎక్కువ ఉంటుందనీ వెల్లడించారు. ఇటీవల అసిఫాబాద్ జిల్లాలో నిండు గర్భిణిని కులాంతర వివాహం చేసుకున్నదని తక్కువ కులమని భర్తలేని సమయంలో మామ కత్తితో కడుపుపై గొంతుపై కోసి హత్య చేసిన ఘటన చాలా అమానవీయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి మత సామరస్యానికి బాటలు వేసిన తెలంగాణ రాష్ట్రంలో పరువు హత్యలు పెరిగాయన్నారు. సూర్యపేట, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో ఎటువంటి ఘటనలు నిత్యం జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు




స్పందించి చట్టం చేయలేదని ప్రశ్నించారు. మద్యం, భ్రూణ హత్యలు, మైక్రోఫైనాన్స్ మొదలగు అనేక అంశాలు మహాసభలు చర్చించబోతున్నామని ఈ మహాసభలని హైదరాబాద్ ప్రజానీకం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి, సహాయ కార్యదర్శి కే ఎన్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రిని భట్టి విక్రమార్క ని కలసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది..ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలపగ నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు..వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులు వారికి ప్రభుత్వ విప్ వివరించడం జరిగింది...

# భవిష్యత్తు కార్యాచరణ పై బీసీ కుల, బిసి ఉద్యోగ సంఘాల సమావేశం

- ఆర్. కృష్ణయ్య

**ముషీరాబాద్, అక్టోబర్ 29 మేకార్తి దినపత్రిక**

42 శాతం బీసీ రిజర్వేషన్లపై జరిగే పరిణామాలు, ప్రతి జిల్లాలో బీసీ జాక్ ఏర్పాటు, ప్రతి కుల సంఘానికి ప్రాతనిత్యం కల్పించి ఉద్యమంలో భాగస్వాములు చేయడం వంటి అంశాలు భవిష్యత్తు కార్యాచరణ పై తెలంగాణ రాష్ట్ర బీసీ జాక్ ఆధ్వర్యంలో 25 బీసీ సంఘాలు,130 బీసీ కుల సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాల తో గురువారం సమావేశం జరగనుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఒక ఒక ప్రకటన లు తెలిపారు. ఈ సమావేశం లకిడికపూల్ లోనీ హోటల్ అశోకాలో జరగనుందని, ఈ సమావేశంలో జరగబోవు పరిణామాలపై ఉద్యోగ సంఘాల కార్యాచరణ ల పై చర్చ, నిర్ణయం రూపొందిస్తామన్నారు.

**42 శాతం చట్టపరంగానే ఇవ్వాలి**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% చట్టపరంగా ఇవ్వాలని కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ పరంగా ఎట్టి పరిస్థితులలో అంగీకరించబోమని అన్నారు. జీవో బలంగా ఉంది చట్టపరంగా, రాజ్యాంగపరంగా, న్యాయపరంగా బలంగా ఉందనీ, కేసు హైకోర్టు సుప్రీంకోర్టులో గెలుస్తుందన్నారు.

# కేంద్ర్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలి డి రవీంద్రన్, టి సాగర్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ప్రతినిధి**

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలనీ చెరుకు రైతుల సంఘం అఖిలభారత అధ్యక్షులు డి రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాగ్లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవటం, వర్షాభావ పరిస్థితులు, కోతుల సమస్యతో సాగు ఖర్చులు పెరిగి, కూలీల కొరత నేపధ్యంలో చెరకు సాగు తగ్గిందన్నారు. గతంలో చెరుకు టన్ను కి 8.5 పంచదార రికవరీ పై ధర % నిర్ణయించగా మొదట 9.5 %కు నేడు 10.5% రికవరీ బేస్ పై ధర నిర్ణయం మూలంగా రైతులకు 8.5%




పైన ఉన్న రికవరీ కి అదనంగా డబ్బులు చక్కర పరిశ్రమ చెల్లించాల్సి ఉండగా 10.5 కు పెంచడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో, తెగుళ్ళు వైరస్ లు కారణంగా రికవరీ తగ్గి రైతులు వచ్చే డబ్బు లో కోత పడిందనీ, దేశవ్యాప్తంగా చెరకు దిగుబడులు తగ్గాయనీ చెప్పారు. దేశీయ అవసరాలు 29 మిలియన్ టన్నులు పంచదార ఉంటే ఈ సీజన్లో 27 మిలియన్ టన్నులు దిగుబడి వస్తుందనీ అంచనా ఉందన్నారు. ప్రపంచం లో చెరకు సాగు లో, పంచాదర ఉత్పత్తి లో భారతదేశం రెండవ స్థానంలో ఉండి మన దేశ అవసరాలకు విదేశీ దిగుమతులు పై ఆధారపడే పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 12 చెక్కెర పరిశ్రమలు ఉండగా కేవలం 7 మాత్రం ఈ సీజన్లో క్రషింగ్ కి అవకాశం ఉంది, ఇవి గతం లో 3,4 లక్షల టన్నుల సామర్థ్యం తో పని చేస్తే నేడు ,25 నుంచి 50 వేల టన్నుల అవకాశం ఉంది సాగు విస్తీర్ణం తగ్గుదల వలన వీటి భవిష్యత్తు కూడా ప్రమాదం లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ పరిశ్రమలు పునరుద్ధరణ ప్రయాత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో సాగు లేదన్నారు. చెరుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ...రాష్ట్ర, దేశ అవసరాలకు అనుగుణంగా చెరుకు సాగు ఆశించిన స్థాయిలో ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలి. చెరకు టన్ను ధర రూ 5000 నిర్ణయం చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్ను కు రూ 1000 బోనస్ చెల్లించాలనీ, అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు రైతులకు అందించాలనీ కోరారు. యాంత్రీకరణ ప్రోత్సాహం కు పూర్తి సబ్సిడీ ఇవ్వాలనీ, డ్రిప్ ఇరిగేషన్ కు బిందు సేద్యం కు పూర్తి సబ్సిడీ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, చెరుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు రచ్చ నర్సింహ్మా రావు, తోటకూర రాజు, ఎనమద్ది రామకృష్ణ నెల్లూరు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఎనమద్ది లెనిన్ సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఈదురు గాలుల బీభత్సం

- ముస్తాబాద్ లో పలు గ్రామంలో తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనాలి
- ఆందోళన పడుతున్న రైతులులబోదిబో అని కన్నీళ్లు పెట్టుకున్న రైతు
- మొంథా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు తడిసిన ధాన్యం



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ బాలసాని శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ మొర్రాయి పల్లె చీకోడు నామాపూర్ మద్దికుంట చిప్పలపల్లి గోపాల్ పల్లె కొండాపూర్ గూడెం ఆవునూర్ తుర్కపల్లె పోతుగల్ సేవాలాల్ తండా బదనకల్ పది చోట్ల వరి ధాన్యం భారీ నష్టం వాటిల్లింది ప్రభుత్వం వారిని నష్టపోయిన రైతులకు నష్టపరియారాన్ని అందించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు .

# ప్రభుత్వ పాఠశాలలోని బాలికల బాత్రూములో సీక్రెట్ కెమెరాలు పెట్టిన అటెండర్ పై పోక్సో కేసు సస్పెన్షన్ వేటు

**పాఠశాలలో జరిగిన పలు కార్యక్రమాల ఫొటోలను సైతం చిత్రీకరించి.. ఏఐతో విద్యార్థినుల ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసిన అటెండర్ యాకుబ్ భాషా వాటిని చూపించి బ్లాక్ మెయిల్ చేస్తూ ఆరుగురు బాలికలపై లైంగిక వేధింపులు**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 కరీంనగర్**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలలోని ప్రభుత్వ పాఠశాలలోని బాలికల బాత్రూములో సీక్రెట్ కెమెరా అమర్చిన అటెండర్ యాకుబ్ రెండేళ్లుగా వీడియోలు,ఫోటోలు తీస్తున్న యాకుబ్ వారం క్రితం బాత్రూములో ఓ పరికరాన్ని గమనించి తల్లిదండ్రులకు చెప్పిన కొందరు విద్యార్థినులు అధికారుల విచారణ అనంతరం నిందితుడు యాకుబ్ పై పోక్సో కేసు నమోదు చేసి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ.



# ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు పేదలకు న్యాయం జరపని ప్రభుత్వాలు

- ప్రభుత్వ నిర్దేశిత కొలతల్లో ప్రజలకు ఇబ్బందులు
- గతంలో పేదలకు ప్రోసిడింగ్ కాపీలు.. ప్రస్తుతం వారిని పట్టించుకోని ప్రభుత్వం
- బేస్మెంట్ వరకు నిర్మించుకున్న పేదలకు మంజూరు కానీ ఇందిరమ్మ ఇండ్లు
- వ్యవసాయ భూములు ఆస్తిపాస్తులు ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29
ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు గ్రామాలలో అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక పేద ప్రజలు లబోదిబోమంటున్నారు. వ్యవసాయ భూములు ఆస్తిపాస్తులు ఉన్నవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని, పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని ప్రజలు వాపోతున్నారు, గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇంటి నిర్మాణం కోసం 3లక్షల ప్రోసిడింగ్ కాపీలు కలెక్టర్ చేతుల మీదుగా మంజూరు కాగా కోటి ఆశలతో లబ్ధిదారులు అసంపూర్తిగా ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వం అందించే సహాయం కోసం ఎదురు చూస్తున్నారు, ప్రస్తుత ప్రభుత్వం నిర్దేశిత కొలతల్లో ఇల్లు నిర్మించుకోవాలని షరతులు విధించగా పేద ప్రజల ఆశలు




ఆవిరైపోయాయి. షరతులు తొలగించి నిజమైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ప్రజలు అధికారుల చుట్టూ, నాయకుల చుట్టూ తిరుగుతున్నారు, పేదలకు అందాల్సిన ఇందిరమ్మ ఇండ్లు భూస్వాముల సొంతమవుతున్నాయని తెలిపారు, పార్టీలకు అతీతంగా పేదలను గుర్తించి వారికి ఇండ్లను కేటాయించాలని వీటిలో రాజకీయాలు చేయొద్దని ప్రతి మనిషికి కూడు, నీడ ఉండాలన్న ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలో ప్రభుత్వ నిబంధనలో మార్పులు చేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రక్తదానం ప్రాణధానంతో సమానం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

- అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం.
- అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు.

మేకార్తి దినపత్రిక అక్టోబర్
ప్రతినిధి



ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ,ప్రజలు,ఆటో డ్రైవర్లు,పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని,విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో,ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, నటేష్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు, డాక్టర్ సంధ్యారాణి,కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుడ్లరవి,పెండ్యాల కేశవరెడ్డి, బుస్స ఆంజనేయులు ,కరీంనగర్,సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ వాహనదారులకు బిగ్ అలెర్ట్ ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్.

- సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారస్తులు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి.

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29
వేములవాడ రిపోర్టర్ ఎర్రం శేఖర్

వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ,వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (%ూచ్రీ=%) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు.ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం,అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర



పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన %×హీూ% వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్,రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం,ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారుల పై చర్యలు

- జరిమానా డబ్బులు కట్టని వారికి, జైలు శిక్ష విధించడం జరుగుతుంది
- చేర్యాల సిఐ ఎల్ శ్రీను

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 29
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



చేర్యాల సిఐ ఎల్ శ్రీను మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 10 వేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం, రెండవసారి మద్యం సేవించి వాహనం నడిపే వారిపై 15 వేల రూపాయల జరిమానా, కట్టని వారికి జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు.వాహనదారులకు ప్రజలకు విజ్ఞప్తి ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు, మరియు మైనర్లు వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు, తల్లి తండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మరియు సైలెన్సర్ మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు వ్యక్తిగత భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి.పై నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కు విజ్ఞప్తి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 29
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాత్సవ కి చేసిన విజ్ఞప్తి మేరకు, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ సికింద్రాబాద్ శతవాహన ఎక్స్‌ప్రెస్ (రైలు నెంబర్ 12713/12714) రైలుకు జనగాం రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపును మంజూరు చేసినట్లు ప్రకటించింది.ఈ సదుపాయం ప్రయోగాత్మకంగా 2025 అక్టోబర్ 30వ తేదీ నుండి అమల్లోకి రానుంది.జనగాం జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడి ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు వ్యాపారవేత్తలు తరచూ హైదరాబాద్, విజయవాడలకు ప్రయాణిస్తుంటారు,శతవాహన ఎక్స్‌ప్రెస్‌కు జనగాం స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించడం వలన ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుంది, ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడుతుంది. ఈ ప్రజా విజ్ఞప్తిని గౌరవించి తక్షణం స్పందించిన దక్షిణ మధ్య రైల్వే యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. జనగాం మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# అత్త జ్ఞాపకార్థం అన్నదానం - ప్రజలకు ఆదర్శం

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 29



?చేర్యాల: పట్టణానికి చెందిన కర్రోళ్ల అన్నమ్మ, తన అత్త కీర్తి శేషులు కర్రోళ్ల భాగ్యమ్మ జ్ఞాపకార్థం మెట్టుగూడ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కర్రోళ్ల భవ్య, చరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.?ఈ సందర్భంగా అన్నమ్మ మాట్లాడుతూ, అత్తగారి జ్ఞాపకార్థం అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని అన్నారు.?అనంతరం నిర్వాహకులు కర్రోళ్ల భవ్య, చరణ్ మాట్లాడుతూ.. "మా నానమ్మ (భాగ్యమ్మ) జ్ఞాపకార్థం ఈ సేవ చేయడం మాకు తృప్తినిచ్చింది. మన ఆత్మీయులను, పెద్దలను స్మరించుకోవడానికి ఇంతకంటే గొప్ప మార్గం మరొకటి లేదు. వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి. ఈ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, తమకు తోచినంతలో ఆకలితో ఉన్నవారికి సహాయం చేస్తూ, సమాజానికి సేవ చేయాలని" వారు ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ఆకలి తీర్చుకున్నారు.

# కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం.. బట్టల షాపులో చెలరేగిన మంటలు

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 29 కరీంనగర్



కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కపిల డ్రస్సెస్ షోరూమ్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి. ఈ మంటల్లో బట్టల దుకాణంతో పాటు వినాయక ఎంటర్ప్రైజెస్, ఫొటోగ్రఫి షాపు, కెనాన్ ఫొటోగ్రఫి దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా కపిల దుకాణం యాజమాన్యానికి భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

# ఇల్లంతకుంట మండల దాచారం గ్రామంలోని పెద కుటుంబ యువతీ వివాహనికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి.

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ఇల్లంతకుంట



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని బొటిమిదీపల్లె (దాచారం) గ్రామంలో తల్లితండ్రులు లేని నిరుపేద కుటుంబం పెడతనపెల్లి.ఎల్లయ్య - శ్రీమఎ శేమఎ బాలవ్వ. కూతురు నాగమణి - రాజిరెడ్డి వివాహనికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బి .టి ఆర్ భేంద్రం తిరుపతిరెడ్డి ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు గౌరవేనీ.శ్రీనివాస్ పయ్యావుల.నవీన్ గౌరవేణి.శ్రీకాంత్ పలుమారు . రవి గౌరవేని.మహేందర్ గౌరవేని.పర్శరములు గొడుగు.రాజు గౌరవెని కనకయ్య , గౌరవేణి.బాబు గౌరవేణి.పోచయ్య గౌరవేణి.బలరాం గౌరవేణి.జనార్ధన్, చంద్రయ్య గొడుగు.రాజు గొడుగు.అజయ్ గొడుగు.రవి దురిట్ల.లక్ష్మీరాజం గౌరవీని.దేవయ్య గొడుగు.రాజయ్య కేశవేణి . భూమేష్ గౌ

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com

నిజం దాగదు వార్త ఆగదు

# నీలం వార్త

RNI TELTET 10134

తెలుగు దిన ప్రతిక

ప్రతి అక్షరం నిజం వైపు

సంపుటి : 2 సంచిక :121 | 30-10-2025 | ఎడిటర్: రాజేశ్వరి | పేజీలు 3 | వెల 2

## రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే!'



'మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే.
నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి"

"ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు"

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(79) తన మనసులోని మాట బయటపెట్టారా?. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ పడాలనుకుంటున్నారా?. జపాన్ పర్యటనకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యల ఆంతర్యం అదేనంటూ చర్చ నడుస్తోంది ఇప్పుడు. మిగతా 2లో

## ఫ్లుటోనియం ఒప్పందం రద్దు

2016 లో ఒబామా హయాంలోనే
ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్

తాజాగా ఈ ఒప్పందాన్ని
శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం

ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో
పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ఫ్లుటోనియం మిగతా 2లో

## ప్రజలు సంయమనం పాటించాలి



- కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిధిలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటపై తాజాగా కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు.
- లైంగిక వేధింపుల ఘటనపై ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది పాత్రపై పోలీసుల విచారణ కొనసాగుతోందని అన్నారు.
- ఇప్పటికే ప్రధాన నిందితుడు అటెండర్ యాకూబ్ బాషా పై పోక్సో కేసు నమోదైందని, ఈ మొత్తం వ్యవహారం అందరి నిర్లక్ష్యం ఉందన్నారు. మిగతా 2లో

## ఆదిలాబాద్‌కు ప్రాణాళికలు రూపొందించండి

**కాళేశ్వరం బ్యారేజీల రిపేర్లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

**సీఆర్ పాటిల్ లేఖపై చర్చ..**

**సాగు, తాగు నీరు అందించాలి**

**సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు**

**పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలి**

సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల మరమ్మతులకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని, వీటి రిపేర్ల కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

నీటిపారుదల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ రివ్యూ మీటింగ్ లో మంత్రి ఉత్తమ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ మాణిక్‌రాజ్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ పంపిన లేఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు.

లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన రేవంత్ రెడ్డి వాటిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు.

లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టువారీగా విశ్లేషణలు చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీరు, తాగు నీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తెచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల మరమ్మతులకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని, వీటి రిపేర్ల కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను మిగతా 2లో

## నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి

ఉద్దండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన
ఉద్దండాపూర్ రిజర్వాయర్ ను ఆమె సందర్శించారు.
భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో
ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు.
2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి
18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు.



ఉద్దండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్దండపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. మిగతా 2లో

## డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు



- వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చివేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు
- ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## టిక్కెట్లు దొరకడం అసాధ్యంగా మారింది.

**12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ.**

పండుగల సీజన్‌లో రైళ్ల ఏర్పాట్లపై కేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించారు.

ముఖ్యంగా ఛత్ పండుగ కోసం బిహార్‌కు వెళ్లే వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు.



## భూతద్దంతో వెదికినా అవి కనిపించరాదు

**'స్థానికం'లో ప్రతిపక్షాలను తుడిచిపెట్టండి**

మహారాష్ట్ర బీజేపీ
శ్రేణులకు అమిత్ షా పిలుపు

అందుకోసమే లాలూ, సోనియా ఆరాటం

త్వరలో మహారాష్ట్రలోని స్థానిక సంస్థలకు జరగనున్న ఎన్నికల్లో ప్రతిపక్షాన్ని పూర్తిగా తుడిచిపెట్టేయాలని బీజేపీ శ్రేణులకు హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు



## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి



- 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
- పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు.

'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మిగతా 2లో

## హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత

**కారును పోలిన గుర్తులు కాంగ్రెస్ వ్యూహమే: హరీశ్ రావు**

**హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం..**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ముఖ్య నేత హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ )కన్నుమూశారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు.

ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.



మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, మిగతా 2లో

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు



- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్
- కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

